క్లుప్తంగా

వైభవంగా పల్లకీసేవ

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పురాతన శ్రీదేవరకోట వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అమెడ శ్రీధర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఆహార ప్యాకెట్లు పంపిణీ

ఖానాపూర్: సినీనటుడు పవన్‌కల్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం పట్టణానికి చెందిన ఆయన అభిమానులు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు అనాథలు, భిక్షాటన చేసే వారికి ఆహార ప్యాకెట్లు అందించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. దుర్గి అజయ్‌గౌడ్, సిద్ధు, అల్తాఫ్, బిట్టు, మల్లేశ్, సాయి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం

కుంటాల: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని విజయసాయి పాఠశాలకు చెందిన జాదవ్ భాస్కర్, ఆడే సురేశ్ అనే విద్యార్థులు హైదరాబాద్‌లోని హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో సీట్లు సాధించారు. గత నెల ఆగస్టు8న పరీక్షలు నిర్వహించగా శుక్రవారం ఫలితాలు విడుదలయ్యాయి. వీరిని శనివారం ఎస్సై సన్మానించి అభినందించారు. ప్రిన్సిపాల్ స్వప్న, వైస్ ప్రిన్సిపాల్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



పాల్గొన్న భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్రం మల్లన్నగుట్ట ఆలయంలో శనివారం 108 పీటలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ–మురళీధర్‌రెడ్డి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం అన్నదానం చేశారు.

ఆలయంలో భక్తుల పూజలు

తానూరు: మండలంలోని బెంబర గ్రామ సమీపంలోని హనుమాన్ ఆలయంలో శ్రావణమాస సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. బోరిగాం సమీపంలోని మహాదేవుడి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ రాజరాజేశ్వరాలయం, ఓలా శివాలయం, కుంటాలలోని మహాదేవుడి, శ్రీ ఉమామహేశ్వర ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. సూర్యాపూర్ రాజరాజేశ్వరాలయంలో మదన్ పూర్‌కు చెందిన లక్ష్మి–రామలింగం భక్తులకు అన్నదానం చేశారు.

సైనికుల విరాళం



విరాళం అందిస్తున్న సైనికులు

కుభీర్: మండల కేంద్రంలోని విఠలేశ్వర మందిరం అభివృద్ధికి కుభీర్‌కే చెందిన 11 మంది సైనికులు తలా కొంచెం జమ చేసి రూ.36 వేలను విరాళంగా అందించారు. శనివారం విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ నార పరశురాంకు అందజేశారు. విరాళం అందించిన వారిలో కె.శ్రీనాథ్, కె.మహేశ్, దొంతుల.గణేశ్, ఎ.గణేశ్, ఎ.భోజన్న, కె.సాయి, లక్ష్మీకాంత్, వీరేశ్, శంకర్, శ్రావణ్, దేవేందర్, లింగేశ్ ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు విఠల్, విజయ్ తదితరులున్నారు.

'నిరుద్యోగులకు న్యాయం చేయాలి'



మాట్లాడుతున్న భూమేశ్

భైంసా: రాష్ట్ర ప్రభుత్వం 2015లో చెప్పినట్లు 15వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఎన్‌ఎస్‌యూఐ ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి భూషణ్‌ఉమ్మే డిమాండ్ చేశారు. శనివారం ముధోల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్వేలు చేసి మరి అసెంబ్లీ టికెట్లు ఇస్తున్న ప్రభుత్వం రాష్ట్రంలో ఎందరు డీఎడ్, బీఎడ్ అభ్యర్థులున్నారో తెలుసుకోలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 5వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ మండల ఇన్‌చార్జి శశికుమార్, నవీన్, మోహినొద్దీన్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

జననేతకు ఘన నివాళి

- గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి
- మహనీయుడి సేవలు గుర్తు చేసుకున్న నాయకులు



లక్ష్మణచాందలో నాయకుల నివాళి



నిర్మల్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



భైంసారూరల్: వానల్‌పాడ్‌లో నాయకులు



కడెం: లింగాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు

లక్ష్మణచాంద: మండలంలోని గ్రామాల్లో శనివారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. మహనీయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తున్నారు. వారి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సోన్ మండలం మాదాపూర్‌లో వైఎస్సార్ అభిమానులు వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఆయన అభిమానులు అల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, నల్ల కల్యాణ్‌రెడ్డి, మ్యాక ప్రేమ్‌కుమార్, నర్సయ్య, మహేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు తరి శంకర్, సలీం, రాజు, జహీర్, సుధాకర్, రహీం, సత్యంచారి, లింగన్న, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్‌లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వారి విగ్రహం వద్ద నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ముధోల్ కోఆర్డినేటర్ బిజ్జంకి ముత్యంరెడ్డి, ఓంప్రకాశ్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలో తన క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు తనిఖీ



కడెం: జాబితా పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరి

కడెం: మండలంలోని ధర్మాజీపేట్, పెద్దబెల్లాల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ రాజేశ్వరి తనిఖీ చేశారు. ఓటరు జాబితాలో సవరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీటీ చిన్నయ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

లోకేశ్వరం: బీఎల్‌వోలు ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్ మోతీరాం అన్నారు. శనివారం మండలంలోని నగర్, పిప్రి, గడ్‌చాంద, బామ్ని(కె), రాజూర గ్రామాల్లోని పోలింగ్ బూత్ కేంద్రాలను తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆదివారం కూడా ఓటరు నమోదు కార్యక్రమం సాగుతుందన్నారు. ఆర్‌ఐ బాలకిషన్, బీఎల్‌వోలు ఉన్నారు.

కుంటాల: ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. ప్రత్యేక ఓటరు నమోదులో భాగంగా శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వారి వెంట డీటీ నరేశ్ గౌడ్, ఆర్‌ఐ అడెల్లు తదితరులు ఉన్నారు.

తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



హెల్మెట్ అందిస్తున్న ఎస్సై రవీందర్

దిలావర్‌పూర్: ప్రమాదాల బారిన పడకుండా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మండల ఇన్‌చార్జి ఎస్సై రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో సాయికృప ఫిల్లింగ్‌స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం హెల్మెట్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దిలావర్‌పూర్ బంక్ యజమాని రాజారపు గంగాధర్ తన ఫిల్లింగ్ స్టేషన్‌లో పెట్రోల్ పోసుకున్న ద్విచక్రవాహనదారులకు కూపన్‌లు అందించి డ్రా పద్ధతిన 25 మందికి ఉచితంగా హెల్మెట్లు అందించడం హర్షనీయమని ఎస్సై పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ సీఆర్‌ఎం శ్రీనివాసరావు, సేల్స్ అధికారి రాజ్‌కుమార్, ఎఫ్‌ఎస్‌సీఎస్ మాజీ చైర్మన్ పాల్దె శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ కుంట గంగాధర్‌రెడ్డి, గంగాధర్, అనిల్, గుణవంత్‌రావు పాటిల్, కదిలి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నార్వాడి భుజంగ్‌రావు పాటిల్, కండెల సుభాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు నిధులు మంజూరు

లోకేశ్వరం: మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మించేందుకు ఉపాధిహామీ పథకం కింద నిధులు మంజూరయ్యాయని జెడ్పీటీసీ లోలం కళావతి ఓ ప్రకటనలో తెలిపారు. అబ్దుల్లాపూర్‌కు రూ.11లక్షలు, అర్లికి రూ.5లక్షలు, బాలజీ నగర్‌కు రూ.16లక్షలు, బిలోలికి రూ.20లక్షల50 వేలు, ధర్మోరకు రూ.15లక్షలు, ఎడ్దూర్‌కు రూ.9లక్షలు, గడ్‌చాందకు రూ.26లక్షలు, గొడిసెరాకు రూ.3లక్షలు, హథ్గాంకు రూ.8లక్షలు, హవర్గకు రూ.6లక్షలు, జోహర్‌పూర్‌కు రూ.3లక్షలు, కన్కపూర్‌కు రూ.13లక్షలు, కిష్టాపూర్‌కు రూ.5లక్షలు, లక్ష్మినగర్ తండాకు రూ.3లక్షలు, లోకేశ్వరంకు రూ.20లక్షలు, మన్మద్‌కు రూ.15లక్షలు, నగర్‌కు రూ.3లక్షలు , నర్సింహనగర్‌కు రూ.3లక్షలు, పంచగుడికి రూ.9లక్షలు, పిప్రికి రూ.15లక్షలు, పోట్‌పల్లి(బి)కి రూ.12లక్షలు, పోట్‌పల్లి(ఎం)కు రూ.5లక్షలు, రాజేశ్‌తండాకు రూ.3లక్షలు, రాజూరకు రూ.22లక్షలు, సాథ్‌గాంకు రూ.8లక్షల 50 వేలు, సేవాలాల్‌తండాకు రూ.13లక్షలు, వట్డోలి గ్రామానికి రూ.7లక్షల నిధులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు.

స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఖానాపూర్‌లో వినతిపత్రం ఇస్తున్న నాయకులు



లోకేశ్వరంలో వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

ఖానాపూర్: చేతివృత్తులు దెబ్బతిని ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పరిమళ్ భౌమిక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ జ్యూవెల్లరీ షాప్‌ల కారణంగా స్వర్ణకారులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు రాష్ట్రం తరహాలో స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షుడు రాంచందర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాగేంద్రబాబు, నరేశ్‌చారి తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: చేనేత, గీత కార్మికుల మాదిరి స్వర్ణకారులకు సైతం పెన్షన్, బీమా సౌకర్యం కల్పించాలని స్వర్ణకారుల సంఘం మండలాధ్యక్షుడు దొడ్డికింది దినేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మోతీరాంకు స్వర్ణకారులు వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి గుండోజీ నరేశ్, రవీందర్‌చారి, చంద్రశేఖర్, రాంగోపాల్, చందు, రాజారాం ఉన్నారు.

కడెం: పుస్తెమట్టెలు, ఉంగరాలను స్వర్ణకారులే తయారు చేసేలా ప్రభుత్వం జీవో తీసుకురావాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ స్వర్ణకారులకు ఐదు వేల పింఛన్, రూ.5 లక్షల ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సంఘం మండలాధ్యక్షుడు ఇనుగుర్తి సదానందం, కోశాధికారి వెంకటచారి, బ్రహ్మచారి, కృష్ణ, సతీశ్ తదితరులు ఉన్నారు.

అల్ఫోర్స్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో ఆకట్టుకున్నారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు వివరించాలన్నారు. డిజిటల్ యుగంలో నైతిక విలువలు మర్చిపోయి బంధుత్వాలను దూరం చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు కృష్ణుడి చరిత్ర తెలియజేసేందుకు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఇలేగాంలో వర్షావాజ్

తానూరు: భైంసా మండలం ఇలేగాం గ్రామంలో ఆదివారం భారతీయ బౌద్ధమహాసభ ఆధ్వర్యంలో వర్షావాజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షులు రమేశ్‌బాబు వాగ్మారే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి బౌద్ధ భిక్షులు దీపరత్న హాజరవుతారని.. నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి భారతీయ బౌద్ధమహాసభ సభ్యులు రావాలని కోరారు.

పీఎంసీ బృందం పరిశీలన



పాఠశాలలో బృందం సభ్యులు

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలను శనివారం పీఎంసీ బృందం సభ్యులు పరిశీలించారు. బోధనోపకరణాల తయారీ, మరుగుదొడ్లు కిచెన్ గార్డెన్ వంటగది తిలకించి ఉపాధ్యాయుల పని తీరు అడిగి తెలుసుకున్నారు. నోడల్ అధికారి గజపల్లి నర్సయ్య, రావుల గంగన్న, హెచ్‌ఎం ఎల్లన్న తదితరులు ఉన్నారు.

పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి



శిబిరంలో కూర్చున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

నిర్మల్‌చైన్‌గేట్: నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, సిబ్బంది ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. యూపీహెచ్‌సీ, యూసీహెచ్‌సీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పారామెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, రాములు, సాదిక్, లత, నాసిరిన్, సురేఖారాణి, నవీన్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

భైంసా: ముధోల్ మండలంలోని తరోడాతండాలో మొరం రోడ్డు కోసం రూ.రెండు లక్షల నిధులు మంజూరవగా శనివారం బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బండారి గంగాధర్, అరిఫొద్దీన్, నాయకులు చిన్నన్న, మోహన్, గణపతి, లతీఫ్, రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ

కడెం: మండలంలోని కొత్త మద్దిపడగ గ్రా మ ంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ అలెగ్జాండర్, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జడ రాజమణి, ఇందూర్‌నేత, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

వర్షం.. అన్నదాతల హర్షం



జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

లక్ష్మణచాంద: మండలంలో 15 రోజుల తర్వాత వర్షం కురువడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు శనివారం సాయంత్రం కురిసిన వర్షంతో పంటలకు జీవం వచ్చిందని రైతులు తెలిపారు.

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం రెండు గంటలపాటు వర్షం కురువడంతో వరద రోడ్లపై చేరింది. దీంతో ప్రజలకు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం లభించింది.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తి చాటాలి



రాచాపూర్‌లో మట్టి సేకరిస్తున్న బీజేపీ నేతలు

ఖానాపూర్: ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలని బీజేపీ నాయకురాలు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. శనివారం పట్టణంలోని శాంతినగర్‌లో 239, 240 బూత్‌ల పరిధిలో మేరీ మిట్టి– మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ అమృత్ వాటిక నిర్మాణం కోసం దేశంలోని ప్రతీ గ్రామం నుంచి మట్టిని సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయజెండాలతో బ్యాండ్ మేళాల నడుమ కాలనీలో ఊరేగింపుగా వెళ్లి మట్టిని సేకరించారు. గోపాల్‌రెడ్డి, సుధాకర్, శ్రావణ్, సాయి, సురేశ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, సోని, సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: స్వాతంత్య్రం కోసం పోరాడి అమరులైన వారి గుర్తుగా ఢిల్లీలో ఇండియాగేట్ వద్ద అమృత్ వాటిక నిర్మిస్తున్నారు. మేరీ మిట్టి– మేరా దేశ్‌లో భాగంగా శనివారం బీజేపీ నాయకులు మండలంలోని రాచాపూర్ గ్రామంలో మట్టిని సేకరించారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కుందేళ్ల హరీశ్, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

సారొస్తున్నారని.. సాఫ్ చేస్తున్నారు





పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు మంత్రి కేటీఆర్ నిర్మల్‌కు ఈనెల మొదటి వారంలో రానున్నట్లు సమాచారం. దీంతో అధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది ఆగమేఘాల మీద జిల్లా కేంద్రంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఎదుట పురాతన శరత్‌మహల్‌లో రెండేళ్లుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగిస్తున్నారు. మంత్రి ప్రారంభించే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎదుట పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

'అందరిని మోసం చేస్తున్న ప్రభుత్వం'



బీజేపీలో చేరిన వారితో రమేశ్ రాథోడ్

ఖానాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆదిలాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు రాథోడ్ రమేశ్ అన్నారు. పట్టణంలోని విద్యానగర్, కప్పలకుంట ప్రాంతాలకు చెందిన పలువురు శనివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మాజీ ఎంపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నియంత పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. కార్యక్రమంలో సంతోశ్, రాము, సత్యవతి, రామకృష్ణ, పరమేశ్‌గౌడ్, శ్రీను, నర్సయ్య, రవీందర్‌రెడ్డి, అనిల్‌రావు, రాజన్న, రాంచందర్, కమలాకర్, శేఖర్, మురళి, గంగారాం తదితరులున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. మరమ్మతులు చేపట్టరూ..



ఖానాపూర్: పట్టణం నుంచి మస్కాపూర్ వెళ్లే మార్గంలో రోడ్డం సమీపంలో మలుపు ప్రమాదకరంగా మారింది. గతంలో భారీ వర్షాలకు కోతకు గురైన రోడ్డుకు తూతూ మంత్రంగా మరమ్మతులు చేయడంతో ఈసారి కూడా దెబ్బతింది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: మల్లారెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ, ఖానాపూర్, ఫోన్: 85238 14097